www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 17 సంచిక (Issue) : 161

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.4.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

మహబూబ్‌నగర్

Mahaboobnagar | Hyderabad | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

39 Years of Excellence 1986-2024

Infinity Learn by Sri Chaitanya

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

- ఆలిండియా 1 RANK — BIBASWAN BISWAS* H.T. NO: 245058146 (SC)
- ఆలిండియా 3 RANK — SALLURI VIVEK H.T. NO: 246133127 (SC)
- ఆలిండియా 4 RANK — VASANTA SRIRAJ H.T. NO: 246162238 (ST)
- ఆలిండియా 5 RANK — HIMANSHU THALOR* H.T. NO: 242050438 (OBC)
- ఆలిండియా 6 RANK — RAJDEEP MISHRA* H.T. NO: 241016175
- ఆలిండియా 8 RANK — P V S D SAI MOHITH H.T. NO: 248008172 (EWS)
- ఆలిండియా 9 RANK — M E VENKATA PARTHIV H.T. NO: 246162250 (EWS)
- ఆలిండియా 10 RANK — A S S D B SIDHVIK SUHAS H.T. NO: 246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

RANK	NAME
106	ADITYA ADHANA
112	CHELLURI CHAKRADHAR
120	VAIDIK
122	POTTA NISWANTH
123	SREEKANTH M
124	AYUSH GANGAL
125	MANOJ SOHAN GAJULA
135	ANVESH SUBHAM PRADHAN
142	MEDIKONDURI AARYAN SRIRAM
145	KRISHNA AGRAWAL
149	VISHARAD SRIVASTAVA
150	AKASH KUMAR
152	ARYAN GUPTA
154	BATCHU ADWAITH
156	AARUSH
160	ARCHIT RAHUL PATIL
164	ABHINAV V
165	MARADANA SAI SIVA LOCHAN
167	DORISALA SRINIVASA REDDY
169	KASAVAJJALA SAI SHREYAS
172	P NIKHIL CHANDRA
175	PALAGIRI SATHISH REDDY
178	KRISH JAIN
180	SOHAM DANGE
181	YALAMARTHI SATYA SRI NEELESH
183	GADE V S S R K TEJAS REDDY
185	REDDI ANIL
192	MAVURU JASWITH
204	GUNTAKANTI SAI GOUTHAM
206	INAPAKURTI RAJESH
207	AKLAVYAVEER SINGH RANA
210	GAUTHAM TATHANGA
213	T SAI DHEERAJ
214	AKARSH RAJ SAHAY
215	YENDKATLA TAGORE RAVINDRA SREE
219	SHREYAS ASTHANA
223	GURRAM HARI CHAITANYA
224	ARMAN SINGHAL
227	KUMARAKALVA PRABHAKAR REDDY
228	RACHIT AHUJA
233	KONDREDDY SAI HANEESH REDDY
235	MUDDA MANIKANTA PRUTHVI RAJ
238	JULAPELLY HARIKAR RAO
242	AVYANSH GARGYA
244	SIDDU CHANDRA TEJA
248	INESH AGGARWAL
249	SALLURI VIVEK
252	GOLLA LEKHA HARSHAA
253	DESU G V N S ARYA CHARAN
259	PALAKSH GOYAL
260	DIVYANSH PANKAJ NAKKHEDE
264	ARNAV GARG
274	KODALI RAMANA GOPAL
275	SIDDHANT AGRAWAL
283	DHRUV GARG
297	SHREYAS BALLATIGI
299	ADITHYA A
304	SUBHRADEEP PAUL
308	KUNTIMADDI HARI HARA TEJA
311	MD KHAJA GHOUSE MOHIUDDIN
318	SRUTARSHI TRIPATHI
326	DHANUKONDA SRINIDHI
333	MURARI GANESH SAI
334	GUNDA GNANESH
339	YASH VASHISHT
353	SIKHAKOLLI GURU SAI TEJA
355	VEMULA NITHEESH KUMAR
369	YASHDEEP SINGH
379	ALAPATI PURNA PRITAM REDDY
384	TUSHAR
393	POLAMARASETTY KARUNYA
395	KESHAV NAVANDAR
399	ANNEPU SATWIK
401	RAMANATHI SRI HARINATH
402	KOTHA HARDHIK REDDY
405	BETHI PRIYESH REDDY
406	THORAT ARNAV GORAKSHNATH
410	AVVARU YASASVI
420	ANNAREDDY VENKATA TANISH REDDY
421	SANVI JAIN
431	AKONI SAHASRANSH REDDY
435	GURNOOR SOHAL
436	RAMIREDDYGARI SURENDHAR REDDY
440	KUSUKUNTLA VISHAL REDDY
454	THAMATAM JAYADEV REDDY
465	ANJAN SINGLA
467	SHUBHAJEET DAS
470	KRISH HARSARIA
481	ANURAG KISHOR PATIL
484	PRABHKOOR
494	VASANTA SRIRAJ
495	VISHRUT GURRALA
508	KANJULA SUMANTH REDDY
509	DEVESH MARYA
519	SATHVIK PRABHU
522	SANNAPUREDDY RAHUL REDDY
525	RAHUL RAO
544	NIKET GARG
551	KESHAV KAUSHIK
556	LUKKA AKSHARA
573	SUVIT VISHWAKARMA
579	PANCHAMENI ASHWIN RAO
591	SHOURYA AGARWAL
599	PULIGADDA SUHAS
600	GOLLAPALLI SURYA VENKATA MANIDEEP
604	CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM
617	BOREDDY SRI SAI ABHINAV REDDY
620	LAKSHIT JAIN
645	SRINIVAS REDDY GUNTAKA
647	ADITYAVARDHAN SRIVASTAVA
658	KAKUMANU DHANUSH
662	RACHIT TUSHARBHAI JANI
670	DASARI UPENDRA
671	KARTIK GOYAL
685	PEDAPROLU LAKSHMI KISHAL
690	KOLLI SURYA SHASHANK
693	THOTA DHEERAJESWAR
694	MARISETTI SAI CHARAN
696	IBTESAM AHMED
704	MUTHYAPU MANVIK
708	CHESTA JAIN
712	YERRAMGARI RAM CHARAN GOUD
713	BOGGARAJU SACHIN
714	JALAGAM SAI RUSHITH
716	SUJAL SATISH MOTAGI
720	THIRAPATI PRUDHVI REDDY
724	LAKSHAY KUMAR
725	BUGADA ROOPANSHA
729	KANAKALA JASWANTH KUMAR
740	PRIYAL PATEL
764	ADISH GUPTA
767	NANNAPANENI HARSHA KIRAN
772	MITHUN S
779	BUDDA TANMAY
780	MOYYA HARSHA VARDHAN
784	AYUSH RAJ
787	GOLLA SHRIRAM
792	KALLU VENKATA PRASUN
795	AARON JASON BAPTIST
802	KOLLI KARNAKAR REDDY
803	RAMALINGAM NAIDU ALLU
804	NEELA PRATHIK KUMAR
807	GOWIDU SIDHARTHA REDDY
808	DHRUV MUNDRA
809	SAGARIKA SINHA
813	MOHAMMAD ASAD UR RAHMAN NISAR
836	ADITYA GARG
838	SWAMINATH SHIJU
839	PAKALA TARUN REDDY
844	ERANKI VENKATA JHANAKI
845	VADDAMANU AAKASH AADHITHYA
846	PUNEETH BETTEM
852	KONCHADA HARSHITH SUBODH
873	CHALLARAPU ABHIRAM
874	RISHABH PARIHAL
879	KORADA JAYAVARDHAN
880	PATURI HEMANTH SAI
891	DHAIRYA GOYAL
898	M B THEJESSHWAN
899	VINAYAK CHANDRA SRIVASTAVA
909	LEKHYA PILLARICHIPPAM
926	RATTANDEEP SINGH PUAR
928	PENUGONDA VENKATA SRINIVAS
929	HARI SAI SRI TEJA DIKSHITH
935	PONNAGANTI PAVAN KUMAR
944	KAARI VENKATA KARTHEEK VYBHAV
945	RAMAGIRI SATHWIK
973	MUTHU S
976	NALLA NANDAN SANTOSH
997	NIHAR CHOUHAN
998	LAKKIREDDY DIXIT REDDY
999	YELAGANSETTY MANIKANTA SAI
1000	PEMMASANI SRINAADD

Congratulations

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / ATS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD

- BOYS RESIDENTIAL – 91000 65899 / 91774 22235, 87126 00768 / 87126 00769
- GIRLS RESIDENTIAL – 91770 46533 / 91000 91871, 89779 05063 / 89779 05064
- DAY SCHOLARS – 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

- KUKATPALLY : 91774 44352
- AMEERPET : 95151 11054
- KONDAPUR : 95151 11428
- VISAKHAPATNAM : 91774 44307
- DILSUKHNAGAR : 91774 44326
- HIMAYATNAGAR : 91774 44341
- TRIMULGHERRY : 91774 44837

కారు, బైక్ ఢీకొని ఒకరి మృతి

వెల్దండ, జూన్ 9: నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రం సమీపంలో హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం కారు, బైక్ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. మండల పరిధిలోని ఎంజీ కాలనీ తండాకు చెందిన రాత్లావత్ మంగ్య నాయక్(35) వెల్దండ నుంచి బైక్‌పై కల్వకుర్తి వైపునకు వెళ్తుండగా, శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న మంగ్యనాయక్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న చత్తీస్‌ఘడ్‌కు చెందిన మోహన్‌సాహుకు స్వల్ప గాయాలయ్యాయి. మంగ్య హైదరాబాద్‌లో కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ రవి ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

వీధి కుక్కల దాడిలో మేకలు మృతి

వనపర్తి టౌన్, జూన్ 9: వీధి కుక్కల దాడిలో మేకలు మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం. పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉండే గంధం శ్యాం శనివారం రాత్రి పశువుల పాకలో గేదెలతో పాటు మేకలను కట్టేసి, ఇంటి కెళ్లాడు. అర్ధరాత్రి గోడ దూకి లోపలికి వెళ్లిన వీధి కుక్కలు మేకలను కరిచి చంపేశాయి. ఆదివారం తెల్లవారు జామున ఉదయం ఐదు గంటలకు గేదెలకు పాలు పిండేందుకు వెళ్లగా అతని అలికిడి విని పశువుల కంపౌండ్‌లో ఉన్న వీధి కుక్కలు పారిపోయాయి. మేకల మృతితో రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని శ్యాం వాపోయాడు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 17 సంచిక (Issue) : 161 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: శే.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | మహబూబ్‌నగర్

Mahaboobnagar | Hyderabad | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru



మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రంలోకి వెళ్తున్న అభ్యర్థులు



హాల్ టికెట్ నంబర్లు చూసుకుంటున్న అభ్యర్థులు



హాల్ టికెట్లు చెక్ చేస్తున్న సిబ్బంది



అభ్యర్థిని బైక్‌పై కేంద్రానికి తీసుకెళ్తున్న ట్రాఫిక్ పోలీస్



దివ్యాంగ అభ్యర్థిని కేంద్రానికి తీసుకొస్తున్న తండ్రి

గ్రూప్-1 ప్రిలిమ్స్.. ప్రశాంతం

- పటిష్టమైన బందోబస్తు మధ్య పరీక్ష
- కేంద్రాలను పరిశీలించిన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ కలెక్టర్లు
- ఆలస్యంగా రావడంతో పాలెంలో ఐదుగురికి అనుమతి నిరాకరణ

నాగర్‌కర్నూల్,(ఆంధ్రజ్యోతి)/మహబూబ్‌నగర్ విద్యావిభాగం/గద్వాల క్రైం /వనపర్తి రూరల్/తెలకపల్లి/బిజినేపల్లి, జూన్ 9: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నాలుగు జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో పరీక్ష నిర్వహించగా, మొత్తం 86 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10:30 గంటలకు పరీక్ష ఉండగా, కేంద్రాల వద్దకు అభ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకే చేరుకున్నారు. పలువురు అభ్యర్థులు చిన్నారులను తల్లిదండ్రుల వద్ద ఉంచి, పరీక్షకు హాజరయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 36 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 15,199 మంది అభ్యర్థులకు గాను.. 12,176 మంది హాజరయ్యారు. 3,023 మంది గైర్హాజరు అయ్యారు. జిల్లా కేంద్రంలోని రెయిన్‌బో స్కూల్, ఎస్వీఎస్ మెడికల్ కళాశాల, ఎంవీఎస్ డిగ్రీ కళాశాల కేంద్రాలను కలెక్టర్ జి.రవినాయక్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పరీక్ష ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది.

● గద్వాల జిల్లా కేంద్రంలో 14 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. 5,231 అభ్యర్థులకు గాను 4,197 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని ఎస్పీ రితిరాజ్ తెలిపారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పరీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె నోడల్ అధికారి, డీఎస్పీ, సీఐలు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

● వనపర్తి జిల్లాలో 17 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. వనపర్తిలో 15 కేంద్రాలు, కొత్తకోటలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 4,843 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 4,007 మంది హాజరయ్యారు. కేంద్రాలకు ఎనిమిది గంటలకే అభ్యర్థులు చేరుకున్నారు. కొందరు ఎలక్ట్రానిక్ వస్తువులు తెచ్చుకోవడంతో ఇబ్బంది పడ్డారు. వనపర్తి పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల కేంద్రం వద్దకు పెబ్బేరుకు చెందిన అభ్యర్థి 15 నిముషాలు ఆలస్యంగా వచ్చారు. దాంతో లోపలికి అనుమతించ లేదు.

● నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లాలోని పలు సెంటర్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. సెంటర్ల వద్ద ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని, రూట్‌లలో ఎస్ఐ స్థాయి అధికారిని నియమించామన్నారు. జిల్లాలో 18 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటలకే అభ్యర్థులు కేంద్రాలకు చేరుకున్నారు. 5,221 మంది అభ్యర్థులకు గాను 4,184 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1,037 మంది గైర్హాజరు అయ్యారు. కలెక్టర్ నాగర్‌కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, పాలెం వేంకటేశ్వర డిగ్రీ కళాశాల కేంద్రాలను పరిశీలించారు. ఆయన వెంట ఎస్పీ, నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ శ్రీరాములు ఉన్నారు. తెలకపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కేంద్రానికి 288 మంది హాజరు కావాల్సి ఉండగా 57 మంది, గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాల కేంద్రానికి 312 మంది అభ్యర్థులకుగాను 60 మంది గైర్హాజరు అయ్యారు. బిజినేపల్లి మండలం పాలెం ప్రభుత్వ ఎస్వీ డిగ్రీ, జూనియర్ కళాశాల కేంద్రానికి ఐదుగురు ఆలస్యంగా రావడంతో అనుమతి నిరాకరించారు. దాంతో వారు వెనుదిరిగారు.





పరీక్షకు వస్తున్న అభ్యర్థులు







బందోబస్తులో ఉన్న పోలీసులు; ఆలస్యంగా వచ్చినందుకు అనుమతి నిరాకరించడంతో గేటు బయటే ఉన్న అభ్యర్థులు ; పరీక్ష అనంతరం కేంద్రం నుంచి బయటికి వస్తున్న అభ్యర్థులు

నేడు భాషా పండితులు, పీఈటీల ధ్రువపత్రాల పరిశీలన

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూన్ 9: ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది. భాషా పండితులు, పీఈటీలకు సంబంధించి అప్‌గ్రేడేషన్‌కు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ధ్రువపత్రాలను పరిశీలించనున్నారు. ఆర్వీఎం మీటింగ్ హాల్‌లో పరిశీలన చేపట్టనున్నారు. అందుకు గాను మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసిన భాషా పండితులు, పీఈటీలు తప్పనిసరిగా సర్వీస్ బుక్, ధ్రువపత్రాలు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ సూచించారు.

ఉండాల్సింది 800 మంది ఉన్నది 400

- పాలమూరు పురపాలికను వేధిస్తున్న పారిశుధ్య సిబ్బంది కొరత
- ఉన్న వారిలో కొందరిని ఇతర పనులకు వినియోగం
- పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో ఇబ్బందులు



బీకే రెడ్డి కాలనీలో ఇళ్ల మధ్య నిలిచిన నీరు

మహబూబ్‌నగర్, జూన్ 9: రాష్ట్రంలోనే అతిపెద్ద మునిసిపాలిటీ, పేరుకు స్పెషల్ గ్రేడ్ పురపాలిక అయిన పాలమూరును పారిశుధ్య సిబ్బంది కొరత వెక్కిరిస్తోంది. ప్రతీ 10 వేల మంది జనాభాకు 28 మంది పారిశుధ్య సిబ్బంది ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. పాలమూరు పురపాలికలో మూడు లక్షల మంది వరకు జనాభా ఉండగా.. ఆ లెక్కన 800లకు పైగానే పారిశుధ్య సిబ్బంది ఉండాలి. కానీ ప్రస్తుతం 415 మంది ఉన్నారు. అందులో 15 మంది వరకు.. కొందరు ఉద్యోగ విరమణ పొందగా, మరికొందరు చనిపోయారు. దాంతో 400 మంది అంటే ఉండాల్సిన సిబ్బందికంటే సగం మంది మాత్రమే పని చేస్తున్నారు. రోజు రోజుకు పట్టణం పెరిగిపోతుంది. కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. కానీ సిబ్బంది మాత్రం ఏళ్ల తరబడి అంతే మంది ఉండటంతో పారిశ్శుధ పనులు చేపట్టడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదివరకు డ్రైనేజీలను వారానికొకసారి శుభ్రం చేస్తుండగా, ఇప్పుడు నెలరోజులైనా శుభ్రం చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి.

100 మంది కోసం ప్రతిపాదనలు

ఉండాల్సిన సిబ్బందిలో 50 శాతం మాత్రమే ఉండటంతో ఉన్న సిబ్బందిపై పని భారం పడుతోంది. అందుకే ఏడాది క్రితం కనీసం వంద మందినైనా నియమించాలని పురపాలిక నుంచి సీడీఎంఏకు ప్రతిపాదనలు పంపగా.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దాంతో ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా మరోసారి పంపించారు.

ఫాగింగ్ అంతంతే..

దోమలు ప్రబలకుండా ఉండేందుకు కాలనీలు, డ్రైనేజీలలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలి. కానీ సీజన్‌లో పురపాలికలోని పలు కాలనీలకు ఒకసారి కూడా వెళ్లి ఫాగింగ్ చేయడం లేదన్న ఆరోపలున్నాయి. పురపాలికలో ఆరు ఫాగింగ్ మిషన్‌లు, వార్డుకు ఒక హ్యాండ్‌స్ప్రే పంపులు ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పలు కాలనీలలో రహదారులు చిత్తడిగా మారాయి. డ్రైనేజీలు లేక ఇళ్ల మధ్యన నీళ్లు నిలుస్తున్నాయి. వీటితో దోమల బెడద అధికమవుతోంది. ఈ సమయంలో ఫాగింగ్ చేయాల్సి ఉండగా పురపాలిక శాఖ ఆ పనులే ప్రారంభించ లేదు. ఫాగింగ్ చేసి, దోమల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



మహబూబ్‌నగర్ పురపాలిక కార్యాలయం

ఇతర పనులకు..

పురపాలికలో అసలే అంతంత మాత్రంగా ఉన్న సిబ్బందిని ఇతర పనుల కోసం వినియోగిస్తున్నారు. దాంతో పారిశుధ్య పనులు చేపట్టడంలో మరింత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పెద్ద నాలాలలో పూడిక తీయడం, ప్లాస్టిక్ నిషేధంపై తనిఖీలు చేయడం, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లకు సిబ్బందిని వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వం వెంటనే సిబ్బంది నియామకాలు చేపట్టి, పారిశధ్య సేవలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మోతీనగర్‌లో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ

యువ దంపతుల ఆత్మహత్య

- ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం



మహేశ్, భానుమతి (ఫైల్)

బల్మూరు, జూన్ 9 : ప్రేమ పెళ్లి చేసుకున్న ఓ యువ జంట చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. నాగర్‌కర్నూల్ జిల్లా, బల్మూరు మండలంలోని జిన్‌కుంటలో ఆదివారం ఈ సంఘటన జరిగింది. ఏఎస్ఐ రేణయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిన్నుకుంట గ్రామానికి చెందిన మహేశ్(20), అదే గ్రామానికి చెందిన భానుమతి(18) ప్రేమించుకున్నారు. వీరి పెళ్లికి ఇరు కుటుంబాల పెద్దలు నిరాకరించారు. దీంతో పెద్దలను ఎదిరించి ఆరు నెలల క్రితం పెళ్లి చేసుకున్నారు. గ్రామంలోనే ఉంటూ, కూలి పని చేసుకుంటున్నారు. వ్యవసాయంలో మహేష్ తండ్రికి తోడుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం కుటుంబంలో చిన్న గొడవ జరగడంతో దంపతులు ఇద్దరూ మనస్తాపానికి గురయ్యారు. ఆదివారం తెల్లవారుజామున గ్రామ సమీపంలోని తమ పొలానికి వెళ్లి, చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. తెల్లారాక గ్రామస్థులు గమనించి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. అచ్చంపేట సీఐ రవీందర్, బల్మూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. యువతి తల్లి ఎల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రేణయ్య తెలిపారు. తమ కుమార్తెను మహేశ్ వేధిస్తున్నాడని భానుమతి తల్లిదండ్రులు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో అతడు జైలుకు వెళ్లి, బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఆ తర్వాత పెద్దలను ఎదిరించి ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఇరు కుటుంబాల వారు రాజీ పడటంతో కేసు కొట్టేసినట్లు తెలిసింది.

వణికిస్తున్న వరుస దొంగతనాలు

- కొత్రలో చోరీ - బంగారం, నగదు అపహరణ

వెల్దండ, జూన్ 9 : నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో వరుస దొంగతనాలు కలవరపెడుతున్నాయి. తాళాలు వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. గత రెండు నెలల క్రితం చెర్కూర్ గ్రామంలో జరిగిన చోరీ మరువకముందే తాజాగా శనివారం రాత్రి కొత్ర గ్రామ సమీపంలోని కోళ్లఫారాల కాలనీలో నాలుగు ఇళ్లలో తాళాలు పగులగొట్టి చోరీకి యత్నించారు. కాగా అందుగుల బాల్‌చంద్రమ్మ అనే మహిళ ఇంట్లో ఉన్న బీరువా పగులగొట్టి అందులో ఉన్న 7500 నగదు, రెండు తులాల బంగారం, 10 తులాల వెండి అపహరణకు గురైనట్లు బాధితురాలు తెలిపారు. అదేవిధంగా బూత్కూరు బాలమ్మ, అందుగుల రామస్వామి, పొలమోని సురేష్ ఇళ్లలో చోరీకి యత్నించినా ఎటువంటి వస్తువులు పోనట్లు తెలిసింది. కొత్ర గ్రామంలో గత ఆరునెలల క్రితం ఏకంగా తాళాలు వేసిఉన్న 11 ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారిని అనుసరించుకుని ఉన్న గ్రామాలే లక్ష్యంగా చోరీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.

గతంలో తిమ్మినోనిపల్లి, నారాయణపూర్, పల్గుతండా, చెర్కూర్ గ్రామాల్లో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. దీంతో ప్రధాన రహదారిపై ఉన్న గ్రామాల ప్రజలు చీకటి అయ్యిందంటేచాలు ఎక్కడ దొంగతనాలు జరుగుతాయోనన్న ఆందోళనకు గురవుతున్నారు. పోలీసులు కొత్ర గ్రామాన్ని సందర్శించి జరిగిన సంఘటనలపై దర్యాప్తు చేస్తున్నారు.

అటవీ జూనియర్ అధికారుల రాష్ట్ర కార్యవర్గంలో

ఏటీఆర్ అధికారులకు సముచిత స్థానం

మన్ననూర్, జూన్ 9: హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన అటవీ శాఖ జూ నియర్ అధికారుల రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో ఏటీఆర్ అధికారులకు సముచిత స్థానం లభించింది. రాష్ట్ర జూనియర్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్య క్షుడిగా నాగేంద్రబాబు, జాయింట్ సెక్రటరీగా సుకన్య ఎన్నికవ్వగా, అమ్రాబాద్ పులుల అభయారణ్య ప్రాంతానికి చెందిన రవికుమార్ జోగుళాంబ జోనల్ కార్యదర్శిగా, ఎండీ ముజీబ్ గోరి జోనల్ సర్కిల్ రిప్రజెంటేటివ్‌గా, హన్మంతు నాయక్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యవర్గంలో అమ్రాబాద్ అధికారులకు సముచితస్థానం లభించడంపై సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

- ఆభరణాలు, రూ.లక్ష నగదు అపహరణ

- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

గట్టు, జూన్ 9 : గట్టు మండలం ఆలూర్ గ్రామంలో తాళం వేసిన ఇంటిలో దొంగలు చొరబడి బంగారు, నగదును ఎత్తుకెళ్లిన ఘటన ఆదివారం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నర్సన్‌గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఇంటికి తాళం వేసి మహబూబ్‌నగర్ జిల్లా మన్నెంకొండకు దైవదర్శనానికి వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులకు వేసిన తాళం విరగ్గొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువాను పగలగొట్టి 9.5 తులాల బంగారం, 20తులాల వెండి ఆభరణాలు, రూ.లక్ష నగదును ఎత్తుకెళ్లారు. దైవదర్శనం అనంతరం శనివారం సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులకు వేసిన తాళం విరగగొట్టి ఉండడాన్ని గమనించి దొంగతనం జరిగిందని గట్టు పోలీసులకు సమాచారం చేశారు. గ్రామానికి పోలీసులు చేరుకొని ఇంటిని పరిశీలించారు. ఇంట్లోని బీరువాను, తలుపులను పరిశీలించారు. ఈ సంఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య సమ్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2:30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు".. అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ ఛైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ ఛైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.

'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్ట్ చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

తైక్వాండోలో ప్రతిభ చాటాలి

- తైక్వాండో సెక్రటరీ సురేందర్



బెల్టులు సాధించిన విద్యార్థులు

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, జూన్ 9 : తైక్వాండో జిల్లా విద్యార్థులు ప్రతిభ చాటాలని జిల్లా తైక్వాండో సెక్రటరీ సురేందర్ అన్నారు. ఆదివారం బాలుర కళాశాల మైదానంలో ఉపాధ్యక్షుడు సాయిలు ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తైక్వాండో గుర్తింపు ఉన్న క్రీడ అని, జిల్లాలో ఎంతో మంది జాతీయ స్థాయిలో పతకాలు సాధించారని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఆత్మరక్షణ కోసం నేర్చుకోవాలని, ప్రతీ ఏడాది ఎంతో మంది శిక్షణ పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో మాస్టర్లు పాల్గొన్నారు.

ఎంపీ గెలుపులో ప్రతీ కార్యకర్త శ్రమ ఉంది

- బీజేపీ జిల్లా నాయకుడు కిషోర్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా నాయకుడు కిషోర్

హన్వాడ, జూన్ 9 : కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానమంత్రి కావాలని, పాలమూర్‌లో అరుణ గెలవాలని ప్రతీ కార్యకర్త కష్టపడడంతోనే పార్టీ గెలిచిందని బీజేపీ జిల్లా నాయకుడు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు కిషోర్ అన్నారు. ఆదివారం వేపూర్ గ్రామంలో నాలుగు బూత్‌ల కార్యకర్తలతో క్షేత్ర స్థాయి సమావేశం నిర్వహించారు. వేపూర్ గ్రామంలోని నాలుగు బూత్‌లలో బీజేపీకి లీడ్ వచ్చిందని, అందుకు కష్టపడిన కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మొదట మండలంలో మెజార్టీ వచ్చిందన్నారు. ఎప్పటికీ కార్యకర్తలు ఇలాగే పని చేయాలని అన్నారు. మోదీ మూడవసారి ప్రధాన మంత్రిగా ప్రమాణం చేసిన సందర్భంగా సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, గ్రామ నాయకులు కృష్ణార్జున్, రఘురాంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాలగోపి, ఆనంద్, భూపతిరెడ్డి, రవి, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు



ముదిరెడ్డిపల్లి గ్రామంలో మహిళలకు స్వీట్లు పంచుతున్న నాయకులు

రాజాపూర్, జూన్ 9 : కేంద్రంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారం చేపడుతున్న సందర్భంగా ఆదివారం మండలంలో బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీకి మళ్లీ అధికారం అప్పగించిన దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సూరిబాబు, గంగాధర్‌గౌడ్, శ్రీనివాస్, సురేష్, రవీందర్, మహేష్ గౌడ్, నాగేష్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.,

ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక



ఎన్నికైన యూనియన్ సభ్యులను సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

జడ్చర్ల, జూన్ 9 : పట్టణంలోని ఆటో యూనియన్ కమిటీని చంద్రగార్డెన్‌లో ఆదివారం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగాని అనిల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా షేక్ హాజీ, జడ్చర్ల మండల అధ్యక్షునిగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా మధు, ప్రధాన కార్యదర్శిగా కొంగళి వెంకట్, కార్యదర్శి హమ్మద్‌ఆలీ, బాబార్, కార్యవర్గ సభ్యులు మహేష్, సలీం, ఇనాయత్, సలహాదారులు రాములు, ఖదీర్‌లను నూతన కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నర్సింగ్, ఇమ్రాన్, పెంటోజీ, లక్ష్మణ్, ఖాజాపాషా, చాంద్‌పాషా, రవీందర్, రాఘవేందర్, కార్తీక్, మహేష్, ఇబ్రహీం, జహంగీర్, సుదర్శన్, నర్సింహ ఉన్నారు.

అక్షరశిల్పి రామోజీరావుకు నివాళి



రామోజీరావు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఫెడరేషన్ నాయకులు

పాలమూరు, జూన్ 9 : రామోజీరావు జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించారని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో అక్షరశిల్పి రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రసార, సమాచార వ్యవస్థలో సుదీర్ఘకాలం పనిచేసి ఎంతో మంది యు వతను జర్నలిస్టులుగా మార్చిన ఘనత రామోజీరావుకే దక్కిందన్నారు. రామోజీరావు జీవితాన్ని నేటియువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పి.శ్రీనివాస్, మోయిస్, సుకుమార్, ఖాదర్, నవతా యాడ్స్ ప్రకాష్, సీనియర్ జర్నలిస్టులు, దిలీప్, సత్యప్రకాష్ పాల్గొన్నారు.

రూ. లక్షలు వెచ్చించారు...

లక్ష్యం మరిచారు

- వృథాగా మారిన జనరల్ ఆసుపత్రి పార్కు
- అక్రమంగా క్యాంటిన్ నిర్వహణ
- పట్టించుకోని అధికారులు



జనరల్ ఆసుపత్రి ఎదుట వృథాగా మారిన పార్కు ఇదే



అక్రమంగా ఏర్పాటు చేసిన క్యాంటిన్

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం), జూన్ 9 : అధికారులు, ప్రజాప్రతినిధుల అనాలోచిత నిర్ణయాల వలన లక్షల రూపాయల నిధులు వృథా అయ్యాయి. అవసరం లేకున్నా కొన్ని స్వార్థ ప్రయోజనాల కోసం జనరల్ ఆసుపత్రి స్థలంలో ఓ పార్కును నిర్మించారు. కానీ, అది ఎవ్వరికి కూడా ఉపయోగంలో లేకుండాపోయింది. అంతేకాకుండా ఓ మాజీ ప్రజాప్రతినిధి బంధువులు అక్రమంగా అందులో క్యాంటిన్‌ను నిర్వహిస్తూ పార్కును అపరిశుభ్రం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజాధనం ఇలా వృథా అవుతున్నా ఎవ్వరికీ పట్టింపులేకపోవడంతో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

● ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట గతంలో ఖాళీ స్థలం ఉండేది. అందులో ఆసుపత్రికి వచ్చే వాహనాలను పార్కింగ్ చేసేవారు. కానీ, అప్పటి ఓ ప్రజాప్రతినిధి మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో ఓ పార్కును నిర్మింపజేశారు. దాని ఖర్చు అక్షరాల రూ. 61.70 లక్షలు. దీన్ని 18.01.2022లో నిర్మించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు సేదతీరేందుకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటు చేశారు. కానీ, అది ప్రస్తుతం వృథాగా మారి లక్షల నిధులు నీళ్లపాలయ్యాయి.

అనాలోచిత నిర్ణయాలతోనే..

వాస్తవానికి ఆ పార్కు స్థలంలో ఆసుపత్రికి వచ్చే వాహనాలను ఉంచేందుకు ఉపయోగించేవారు. అంతేకాకుండా అప్పటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్ అదే స్థలంలో రోడ్డు ముందు భాగంలో షెట్టర్లు నిర్మించి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం ఫైల్‌ను కూడా సిద్ధం చేసి కలెక్టర్, ఎమ్మెల్యేకు నివేదించారు. వాటి అద్దెతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని భావించారు. కానీ, అప్పటి ప్రజాప్రతినిధి ఆ నిర్ణయాలను పక్కన పెట్టి మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో పార్కును నిర్మింపజేశారు. ఆ పార్కు వలన ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. లక్షల రూపాయల నిధులు వృథా అయ్యాయి.

అధ్వానంగా పార్కు

ప్రస్తుతం పార్కు అధ్వాన స్థితికి చేరుకుంది. అందులోకి ఎవ్వరు వెళ్లడం లేదు. కనీసం చెట్లకు నీళ్లు పట్టే వాళ్లు కూడా కరువయ్యారు. అందులో ఉండే చెట్లు ఎండిపోతున్నాయి. చెత్తా, చెదారంతో నిండి అధ్వానంగా కనిపిస్తోంది. అంతేకాకుండా అందులో ఏర్పాటు చేసిన క్యాంటిన్ వాళ్లు దాన్ని ఉపయోగించుకుంటున్నారు. క్యాంటిన్‌కు వచ్చే వారు అక్కడే తిని ప్లేట్లు, ఇతర తినుబండారాలు పారవేస్తున్నారు. కనీసం వాటిని ఊడ్చే దిక్కు కూడా లేకుండా పోయింది.

అక్రమంగా క్యాంటిన్ నిర్వహణ

అదే పార్కులో ఓ ప్రజాప్రతినిధికి సంబంధించిన బంధువులు అక్రమంగా క్యాంటిన్‌ను నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఆ క్యాంటిన్ నిర్వహణ కోసం ఓ భవనాన్ని కూడా నిర్మించారు. కానీ, దాన్ని వాడుకో కుండా పార్కు స్థలంలో క్యాంటిన్ పెట్టుకున్నారు. ఆ క్యాంటిన్ నిర్వహణకు అద్దెకూడా చెల్లించడం లేదు. రాజకీయ అండదండలు ఉండడంతో వారు ఉచితంగానే క్యాంటిన్‌ను కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా వేరేవాళ్లకు అద్దెకు ఇచ్చినా ఆసుపత్రికి నెలకు రూ. ఐదు వేల నుంచి 10వేల వరకు అద్దె వచ్చి హెచ్‌డీఎస్‌కు నిధులు జమ అయ్యేవి. దాన్ని తొలగించాలంటే ఎవరూ సాహసం చేయడం లేదు. పైగా పార్కులోకి ఎవరూ వెళ్లకుండా క్యాంటిన్ యాజమాన్యం అడ్డుకుంటోంది. క్యాంటిన్‌లో టిఫిన్ చేసేవారిని మాత్రమే వారు అనుమతిస్తుండడంతో ఎన్నోసార్లు గొడవలు కూడా జరుగుతున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

హెచ్‌డీఎస్ సమావేశంలో చర్చించాం

కరోనా సమయంలో ఆసుపత్రి ప్రాంగణం గ్రీనరీగా ఉండాలనే ఉద్దేశంతో ఈ పార్కును నిర్మించారు. పార్కును వృథా చేయకుండా ప్రజలకు వినియోగంలోకి తెస్తాం. పార్కు స్థలంలో రోడ్డు ముందు షెట్టర్లు నిర్మించి ఆదాయం సమకూర్చుకునేందుకు ఇటీవల జరిగిన హెచ్‌డీఎస్ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యే కూడా నిధులు ఎలాగైనా తెప్పించి షెట్టర్లు నిర్మించాలని సన్నాహాలు చేస్తున్నారు. దీనిపై కలెక్టర్‌కు కూడా నివేదికలు పంపాం.

- డాక్టర్ జీవన్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్



మద్దిగట్లలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కోయిలకొండ : గార్లపాడ్‌లో విద్యార్థుల నమోదు చేస్తున్న హెచ్‌ఎం

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- బడి బాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

భూత్పూర్, జూన్ 9 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని మద్దిగట్ల, కప్పెట, పాత మొల్గర, కొత్తమొల్గర, పోతులమడుగు, వెల్కిచర్ల తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ మీ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని, మీ పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు గ్రామాల్లో తల్లిదండ్రులను సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మానిటరింగ్ (ఏఎంఓ) దుంకుడు శ్రీనివాసులు మండల కేంద్రంలో ఉన్న ఎంఈవో కార్యాలయంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూనిఫాం దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ఉపాధ్యాయులతో ఆయన బడిబాట కార్యక్రమంలో ఎంత మంది విద్యార్థులు బడిలో చేరుతున్నారని, అదేవిధంగా గ్రామాల్లో పిల్లల తల్లి దండ్రులకు విద్యపట్ల ఏ విధంగా అవగాహన కల్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, సీఆర్పీ విక్రమ్, ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్కారు బడిలోనే మెరుగైన వసతులు

కోయిలకొండ : సర్కారులు బడుల్లోనే మెరుగైన వసుతులు కల్పించి నాణ్యమైన విద్యను అందుతుందని గార్లపాడ్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం స్వర్ణలత తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం గార్లపాడ్‌లో ప్రచారం చేశారు. పాఠశాలలు ప్రారంభం నాటికి విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందించనున్నట్లు తెలిపారు.

11, 12 తేదీలలో జడ్పీ స్థాయీ సంఘం సమావేశాలు

మహబూబ్‌నగర్ టౌన్, జూన్ 9 : ఈ నెల 11, 12 తేదీల్లో జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో రాఘవేందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11న 2, 3, 4, 5వ స్థాయీ సంఘం సమావేశాలు, 12న 6, 7, 1వ స్థాయీ సంఘం సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

శిలాఫలకానికే పరిమితం

- నిర్మాణానికి నోచుకోని మినీ స్టేడియం
- ఒక్క పరికరం కూడా ఏర్పాటు చేయని అధికారులు
- రూ. కోటీ 20 లక్షల నిధులు వృథా
- వాడుకలోకి తీసుకోవాలంటున్న యువత



↑ గండీడ్‌లో నిరుపయోగంగా నిలిచిన మినీ స్టేడియం


గండీడ్, జూన్ 9 : మండల కేంద్రంలో నిర్మించాల్సిన మినీ స్టేడియం కలగానే మిగిలింది. మినీ స్టేడియం నిర్మిస్తే యువత క్రీడలు ఆడుకొని, శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని గత ప్రభుత్వంలోని పెద్దలు మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. రూ.కోటీ 20 లక్షల రూర్బన్ నిధులతో గండీడ్‌లో సుమారు ఐదు ఎకరాలలో నిర్మించాలని భావించారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, ఖోఖో, కబడ్డీ, క్రికెట్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్ వంటి క్రీడలు ఆడేందుకు వీలుగా ఉండాలి. మైదానం అయితే హద్దులు నిర్ణయించారు కానీ, స్టేడియంలో ఏర్పాటు చేయాల్సిన పరికరాలు బిగించలేదు. స్టేడియం కోసమని ఏర్పాటు చేసిన స్థలంలో ఇప్పటి వరకు ఒక్క సారి కూడా ఆటలు ఆడలేదు. మినీ స్టేడియంను వాడుకలోకి తీసుకరావాలని యువకులు కోరుతున్నారు.

మినీ స్టేడియం మా ఆధీనంలోకి రాలేదు

స్టేడియంలో ఒక కార్యాలయం, ఒక్క గది, బాత్ రూము ఉండాలి. ఒక వాచ్‌మెన్ కూడా ఉండాలి. యువత, యువజన సంఘాల నాయకులు ముందుకు వచ్చి వాడుకలోకి తీసుకురావాలి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు వాడుకోవచ్చు. మినీ స్టేడియం కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుక వెళ్లి వాడుకలోకి తీసుకవచ్చేలా కృషి చేస్తాము.

- శ్రీనివాస్, డీవైఎస్‌వో, మహబూబ్‌నగర్

క్రీడాకారులను ప్రోత్సహించాలి



గండీడ్ మండలంలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారు. యువకులు, విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించాలి. అలాంటి వారు క్రీడల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలి. క్రీడల్లో రాణించిన యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.

- అయూబ్‌ఖాన్, గండీడ్ ఉన్నత పాఠశాల పీడీ

మినీ స్టేడియంను వాడుకలోకి తీసుకురావాలి



బీపీఎడ్ పూర్తి చేసుకొని ఉన్నాను. క్రీడలంటే ఇష్టం. మినీ స్టేడియంను వాడుకలోకి తీసుకవస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇంకా ఎంతో మంది క్రీడలు ఆడేందుకు ముందుకు వస్తారు. మౌలిక వసతులు ముఖ్యం.

- మహమ్మద్ ఖతాల్, యువకుడు, గండీడ్

వర్గీకరణకు కాంగ్రెస్ మద్దతుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పాలమూరు, జూన్ 9 : ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వటంపై తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి హర్షం వ్యక్తం చేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వటం సంతోషకరమన్నారు. ఉమ్మడి జిల్లాలోని మాదిగ ఓటర్లకు నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో చైర్మన్ పోకల కిరణ్ కుమార్, సంగీతపు రాజలింగం, కోళ్ల వెంకటేష్, బోనాసి రాములు, మల్లెపల్లి జగన్, బరిగెల రాములు, యం.స్వామి, పరశశేఖర్, బేడిపూరి స్వామి, జె.నాగరాజు, దిలీప్, ప్రసాద్, జగన్ పాల్గొన్నారు.

విశ్వకర్మల వివాహాలకు సహకారం

- విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అడ్లూరి రవీంద్రాచారి



వేదికపై పాల్గొన్న ప్రముఖులు

మహబూబ్‌నగర్ టౌన్, జూన్ 9 : విశ్వకర్మ కులస్తుల యువతీ, యువకుల వివాహా లు నిర్వహించేందుకు ఫౌండేషన్ ఎంతో దోహదపడుతుం దని విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అడ్లూరి రవీంద్రాచారి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మౌనేశ్వర స్వామి దేవాలయం లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి దాదాపు 50 మంది యువతి యువకులు పాల్గొని తమ వివరాలు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ రవీంద్రాచారి, జిల్లా సమన్వయ కర్త వేణుగోపాలా చారి మాట్లా డుతూ విశ్వకర్మ యువతి, యువకుల వివాహాల నిర్వహణకు సంస్థ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో గతంలో ఫౌండేషన్ రెండు పర్యాయాలు సమావేశం నిర్వహిం చిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావడం సంతోషకరమని తెలిపా రు. ప్రతీ నెల ఒక రోజు ఇలా సమావేశాలు నిర్వహించి తమ వంతుగా సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో బ్రహ్మయ్యచారితో పాటు స్వర్ణకార సంఘం నాయకులు పలువురు తమ అభిప్రాయం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

శ్రీకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం



అవార్డులను అందుకుంటున్న గోనెల రాధాకృష్ణ

జడ్చర్ల, జూన్ 9: పట్టణానికి చెందిన గోనెల రాధకృష్ణకు ఆదివారం పాలమూరు పట్టణంలోని శ్రీకరి పౌండేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజి సేతరత్న అవార్డును ఆదివారం ప్రధానంచేశారు. సంస్కృతిక కార్యక్రమాలతో పాటు, సమాజసేవ కార్యక్రమాలు, కళారంగంలో అధ్యాత్మిక భక్తి విశిష్ట సేవలందిస్తున్న వారికి శ్రీకర పౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డుల పంపిణి కార్యక్రమంలో రాధాకృష్ణకు అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో అవార్డుల ప్రధానోత్సవ వ్యవస్థపకుడు మెట్టుకాడి శ్యాంసుందర్, డాక్టర్ అభిలాష్‌రెడ్డి, మౌనికరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, ముత్య స్వామిలతో పాటు తదితరులున్నారు.

'జీరో విద్యుత్ బిల్లులు ఇవ్వాలి'

నారాయణపేట, జూన్ 9 : నారాయణపేట మునిసిపల్ మూడవ వార్డులో ఈనెల ఒకటి నుంచి ఐదవ తేదీ వరకు విద్యుత్ లైన్‌మెన్‌లు జీరో బిల్ కాకుండా డబ్బులతో కూడిన బిల్ కొట్టడం తగదని మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ఆదివారం పేర్కొన్నారు. పారమెంట్, స్థానికి సంస్థల ఎమ్మెల్సీ కోడ్‌తో నిలిచిన గృహజోతి ఉచిత విద్యుత్ జీరో బిల్లు జారీకీ నారాయణపేటలో విద్యుత్ శాఖ అధికారులు తాజాగా శ్రీకారం చుట్టారు. కానీ మూడవ వార్డులో డబ్బుల బిల్ కొట్టడంపై ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి దృష్టి సారించి 200 యూనిట్ల లోపు ఉన్న విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్ అందేలా చూడాలని కోరారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో రిషి విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్, సలహాదారు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూన్ 9 : జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని రిషి నీట్ ఐఐటీ, జేఈఈ అకాడమీ, రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. యువరాజ్ నాయక్ ఎస్టీ విభాగంలో 805 ర్యాంక్, జోయల్‌కుమార్ ఎస్సీ విభాగంలో 1251 సాయిప్రతిక్ష 7959వ ర్యాంక్, ఓబీసీ కేటగిరీలలో కౌసిక్ యాదవ్ 4461వ ర్యాంక్, వంశీచంద్ర 8204వ ర్యాంక్‌లు సాధించారు. జనరల్ కేటగిరి కోటాలో సాకేత్‌సింగ్ 14741వ ర్యాంక్‌లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకట్, సలహాదారు వెంకటయ్యలు అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలలో ప్రతిభ జయభేరి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూన్ 9 : జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు. ఆల్ ఇండియాలో ప్రవీణ్ 6వ ర్యాంక్, శ్రీకాంత్ 226వ ర్యాంక్, రాము 256 ర్యాంక్, శివ 328 ర్యాంక్, శ్రీనిత్య 1200వ ర్యాంక్, చరణ్‌లాల్ 1747వ ర్యాంక్, సునీల్ కుమార్ 2162వ ర్యాంకు, సుమంత్ 2240వ ర్యాంక్, నవీన్‌కుమార్ 2868వ ర్యాంక్, అనిరుధ్‌గౌడ్ 3763వ ర్యాంక్, శ్రీనివాస్ 4112వ ర్యాంక్, విష్ణువర్ధన్‌రెడ్డి 4775వ ర్యాంక్, కార్తిక్‌సాగర్ 7629వ ర్యాంక్, గణేష్ 7876వ ర్యాంకులు సాధించారు. 18 ఏళ్లుగా ఏన్నో ర్యాంకులు సాధిస్తూ జిల్లాలోనే మొదటి స్థానం నిలుస్తూ వస్తోందని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ముఖ్య సలహాదారులు కె.మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కె.జనార్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో వాగ్దేవి దూకుడు



అన్విత



శివ



సాయిభరత్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, జూన్ 9 : జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో దూకుడు ప్రదర్శించారు. కళాశాలకు చెందిన అన్విత 723వ ర్యాంక్, సాయిభరత్ 1140వ ర్యాంక్, శివ 2686వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి, అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి విద్యారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా విజేతలు వాగ్దేవి విద్యార్థులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నవ్య

కుటుంబ కదంబం

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్, ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పండం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్‌ఆర్‌ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే.. అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.



భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు. తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao,** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Tirumala Hills, Appannapally, MAHABOOBNAGAR. Editor: **K.Srinivas.** Phone No: 239577,
RNI NO. APTEL/2008/24549. **Managing Director : Vemuri Radha Krishna,** Founder: K.L.N.Prasad.



Happy Birthday
నందమూరి
బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
GREEN METRO MOVIES ప్రొడ్యూసర్
బొడ్డు రవిశంకర్‌రావు అధ్యక్షులు
కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ



నందమూరి వంశాంకురం..
తారకరాముని అంశాంకురం..
నటసింహం.. రాజకీయ రణసింహం..
అన్స్టాపబుల్ అన్న మాటకి అసలైన నిదర్శనం..
ఎవర్ గ్రీన్ అన్న పదానికి నిండైన ప్రతిరూపం..
నిక్కచ్చికీ నిజాయితీకి నిలువెత్తు నిజరూపం..
కథానాయకుడి నుంచి మహానాయకుడై
ఎదిగిన విశ్వరూపం..
తెలుగు అక్షరానికున్నంత అందం..
తెలుగు భాషకున్నంత దర్పం..
కలబోసి వెలుగుతున్న తెలుగుతేజం..
సినిమారంగంలో ఉండి
తొలి హాట్రిక్ శాసనసభ్యులు...
నందమూరి బాలకృష్ణ గారికి
జన్మదిన శుభాకాంక్షలు..
- WITH BEST WISHES -
KOMMINENI VENKATESWARA RAO
KANAKADURGA ARTS
B. SUDHAKAR NAIDU
KURNOOL
D. RAKESH CHOUDARY
TIRUPATI



ఈ చిత్రం ముగింపు ఎవ్వరికీ చెప్పవద్దు !
NVR CINEMA
PASSION STUDIOS
THE ROUTE
think
నా పేరు "మహారాజ"
నేను సెలూన్ షాపు నడుపుతున్నాను
నా "లక్ష్మి" పోయిందని పోలీస్ కేసు పెట్టాను
ఎవరా "లక్ష్మి" తెలుసుకోవాలంటే
తప్పక చూడండి !
విజయ్ సేతుపతి ప్రతిష్ఠాత్మక 50వ చిత్రం
మహారాజ
IN THEATRES JUNE 14TH
WRITTEN & DIRECTED BY NITHILAN SAMINATHAN
IN TELUGU & TAMIL
NETFLIX
ANDHRA PRADESH & TELANGANA RELEASE BY : NVR CINEMA - 79895 67742, 99669 63111



SITHARA ENTERTAINMENTS
SRIKARA STUDIOS PRESENTS
FORTUNE FOUR CINEMAS
TEAM
NBK 109
ముచ్చటగా మూడోసారి అత్యంత భారీ మెజారిటీతో
అఖండ విజయం సాధించిన
మా నందమూరి బాలకృష్ణ గారికి శుభాకాంక్షలు
SMOKING IS INJURIOUS TO HEALTH